# అంగన్వాడి కార్యకర్త / ఆయా/ మిని అంగన్వాడి కార్యకర్త పోస్టులు ఎంపిక కొరకు జారీచేయబడిన ప్రకటన

ప్రభుత్వ ఉత్తర్వులు నెం. 39 స్త్రీ శిశు మరియు వయో వృద్ధుల శాఖ తేది : 06.09.2011 మరియు స్త్రీ శిశు మరియు వయో వృద్ధుల శాఖ తేది 27.01.2012 అనుసరించి తేది 31.3.2017 నాటికి 14 ఐ.సి.డి.యస్. ప్రాజెక్టు నందు ఏర్పడిన ఈ దిగువ పేర్కొన్న అంగన్వాడి కార్యకర్త / మిని అంగన్వాడి కార్యకర్త /ఆయా పోస్టుల ఖాళీలను పోస్టు ఖాళీ ఏర్పడిన తేది ఆధారముగా ప్రభుత్వము వారు రూల్ ఆఫ్ రిజర్వేషన్ కొరకు నిర్దేశించిన కమ్యూనల్ రోస్టర్ రిజిస్టర్ అనుసరించి ఐ.సి.డి.యస్. ప్రాజెక్టును ఒక యూనిట్ గా పరిగణించి రిజర్వేషన్ కేటగిరిని నిర్ధారించి సంబంధిత కేటగిరి అభ్యర్ధులతో భర్తీ చేయుటకు ప్రాజెక్టు పరిధిలో గల ఈ దిగువ ఖాళీలను కేటగిరి వారీగా ప్రకటించడమైనది.

| | కార్యకర్త | ఆయా | మినీ కార్యకర్త | మొత్తం |
|---|---|---|---|---|
| జనరల్ ఖాళీలు | 36 | 136 | 0 | 172 |
| దివ్యాంగుల ఖాళీలు | 22 | 51 | 9 | 82 |
| మొత్తం ఖాళీలు | **58** | **187** | **9** | **254** |

**ఖాళీల వివరములు :-**

| క్రమ సంఖ్య | ప్రాజెక్ట్ పేరు | ఖాళీలు | | | | దివ్యాంగుల ఖాళీలు( APS &S S Rules 22 (e)(ii) ననుసరించి | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | కార్యకర్త | ఆయా | మిని కార్యకర్త | మొత్తం | కార్యకర్త | ఆయా | మిని కార్యకర్త | మొత్తం |
| **అనకాపల్లి డివిజన్** | | | | | | | | | |
| 1 | అనకాపల్లి (అర్బన్) | 0 | 1 | 0 | 1 | 0 | 2 | 0 | 2 |
| 2 | కశింకోట | 0 | 7 | 0 | 7 | 2 | 4 | 1 | 7 |
| 3 | రావికమతం (చోడవరం, బుచయ్యపేట మండలం) | 1 | 11 | 0 | 12 | 1 | 3 | 0 | 4 |
| 4 | కె.కోటపాడు | 1 | 5 | 0 | 6 | 3 | 1 | 1 | 5 |
| 5 | యలమంచిలి | 4 | 5 | 0 | 9 | 0 | 5 | 2 | 7 |
| 6 | వి. మాడుగుల | 4 | 8 | 0 | 1 | 1 | 2 | 1 | 4 |
| **అనకాపల్లి డివిజన్ మొత్తం** | | **10** | **37** | **0** | **47** | **7** | **17** | **5** | **29** |
| **నర్సీపట్నం డివిజన్** | | | | | | | | | |
| 1 | రావికమతం (మండలం) | 0 | 6 | 0 | 6 | 2 | 3 | 0 | 5 |
| 2 | నర్సీపట్నం | 3 | 6 | 0 | 9 | 0 | 1 | 0 | 1 |
| 3 | కోటవరట్ల | 1 | 9 | 0 | 10 | 2 | 4 | 2 | 8 |
| 4 | నక్కపల్లి | 0 | 8 | 0 | 8 | 1 | 5 | 0 | 6 |
| **నర్సీపట్నం డివిజన్ మొత్తం** | | **4** | **29** | **0** | **33** | **5** | **13** | **2** | **20** |
| 1 | భీమునిపట్నం | 1 | 8 | 0 | 9 | 3 | 7 | 1 | 11 |
| 2 | విశాఖ (అ) – 1 | 15 | 29 | 0 | 44 | 1 | 4 | 0 | 5 |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 3 | విశాఖ (అ) – 2 | 2 | 3 | 0 | 5 | 0 | 1 | 0 | 1 |
| 4 | పెందుర్తి | 2 | 14 | 0 | 16 | 3 | 6 | 1 | 10 |
| 5 | సబ్బవరం | 2 | 16 | 0 | 18 | 3 | 3 | 0 | 6 |
| **విశాఖ డివిజన్ మొత్తం** | | **22** | **70** | **0** | **92** | **10** | **21** | **2** | **33** |
| **3 డివిజన్లు మొత్తం** | | **36** | **136** | **0** | **172** | **22** | **51** | **9** | **82** |

2. రిజర్వు చేయబడిన కేటగిరి పోస్టులకు అట్టి కేటగిరి అభ్యర్దుల నుండి మాత్రమే దరఖాస్తులు స్వీకరించబడును. రిజర్వు చేయబడిన కేటగిరి పోస్టులకు మిగిలిన వారు దరఖాస్తు చేసినను అట్టి వారి దరఖాస్తులను తిరస్కరించ బడును. అట్టి అభ్యర్దుల దరఖాస్తులను అర్హుల జాబితా నందు పొందుపరచకుండా తిరస్కరించబడునని తెలియచేయడమైనది. మరియు పైన సూచించిన 82 దివ్యాంగుల ఖాళీలు కు మాత్రమే ఏ కేటగిరికైనా చెందిన దివ్యాంగులైన (VH,HH, OH) దరఖాస్తు చేసుకోన వచ్చును. సదరు కేటగిరికి చెందిన అభ్యర్ధి దరఖాస్తు చేసినచో మిగిలిన దరఖాస్తులు తిరస్కరించబడును. లేనిచో మిగిలిన దివ్యాంగుల దరఖాస్తులు పరిశీలించబడును ( మూడు పర్యాయములు నోటిఫికేషన్ ఇచ్చిన వారికీ మాత్రమే).

3. కావున, ప్రధానముగా స్థానిక స్థిరనివాసము మరియు ఈ దిగువ ఉదహరించిన అర్హతలు కలిగిన వివాహిత స్త్రీ అభ్యర్దుల నుండి సదరు పోస్టుల ఎంపిక కొరకు దరఖాస్తులను ఆహ్వానించడమైనది.

4. **అంగన్వాడి కార్యకర్త / మిని అంగన్వాడి కార్యకర్త /ఆయా పోస్టు కొరకు కావలసిన అర్హతలు :**

**అభ్యర్ధి తప్పనిసరిగా 10 వ తరగతి ఉత్తీర్ణత అయి ఉండవలెను**. తేది 01.07.2016 (నియామక సంవత్సరం) నాటికీ 21 సంవత్సరములు నిండి 35 సంవత్సరములు పూర్తి కానీ వయస్సు కలిగి ఉండవలెను. అట్టి కనీస వయస్సు కలిగిన అభ్యర్దులు SC / ST లకు కేటాయించిన అంగన్వాడి కేంద్రము లలో లభ్యముకానప్పుడు మాత్రమే 18 సంవత్సరములు నిండిన అభ్యర్దుల దరఖాస్తులను పరిశీలించబడును.

5. అంగన్వాడి కేంద్రం నిర్వహణకు మరియు ప్రభుత్వము చే నిర్దేశించబడే ఇతర విధులు నిర్వర్తించుటకు ఆటంకము కలగని అంగవైకల్యము కలిగిన వ్యక్తులు మాత్రమే వికలాంగులకు కేటాయించిన పోస్టులకు దరఖాస్తూ చేయుటకు అర్హులు.

(G.O. Rt. No. 39, Dept. for WCD & SC (ICDS) Dt: 06.09.2011)

6. **అంగన్వాడి కార్యకర్త / మిని అంగన్వాడి కార్యకర్త /ఆయా ల పారామీటర్స్**

| సంఖ్య | పారామీటర్స్ | మార్కులు |
|---|---|---|
| 1 | 10 వ తరగతి పరీక్ష నందు ఉత్తిర్నత అయినచో | 50 |
| 2 | ప్రీ స్కూల్ టీచర్ /క్రిషి / ప్రీ స్కూల్ మేనేజ్మెంట్ నందు ఇంటర్ మీడియట్ బోర్డు కూడా గుర్తింపు పొందిన యూనివర్సిటీ ద్వారా పొందిన సర్టిఫికేట్ కలిగిన వారు లేదా ECE వర్కర్ గా పనిచేయుచున్న వారికీ | 05 |
| 3 | (a) వితంతువులకు | 05 |
| | (b) మైనర్ పిల్లలు కలిగిన వితంతువులకు | 05 |

| | | |
|---|---|---|
| 4 | పూర్తి అనాధ లేదా క్రషి మరియు హోమ్ లేదా ప్రభుత్వ సంస్థల నందు నివసించి మంచి నడవడిక మరియు సత్ప్రవర్తన సర్టిఫికేట్ కలిగిన వారికీ | 10 |
| 5 | అర్హత కలిగిన వికలాంగులకు | 05 |
| 6 | మౌఖిక ఇంటర్వ్యూ | 20 |
| **మొత్తం** | | 100 |

(G.O. Ms. No. 18, WDCW & DW (ICDS) Dept., Dated 15.05.2015)

(1) కావున పైన ఉదహరించిన అర్హతలు మరియు ప్రాధాన్యతలు కలిగిన స్త్రీ అభ్యర్దినిలు అవసరమైన ధృవీకరణ పత్రములను జతపర్చి వారి వారి దరఖాస్తులను తేది. 10.5.2017 దిన సాయంత్రం 5.00 గంటలు లోగా **మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకొనవలెను.**

(2) నిర్దేశించిన అర్హతలు మరియు ప్రాధాన్యములకు సంబంధించిన ధృవీకరణ పత్రములు జతపర్చబడని దరఖాస్తులు అర్హత కొరకు పరిశీలించబడవు.

7. అర్హత పొందిన అభ్యర్దులకు మౌఖిక పరీక్ష కొరకు తేది సంబంధిత శిశు అభివృద్ధి పధకపు అధికారిణి వారు కాల్ లెటర్స్ ను జారీ చేయుదురు. కాల్ లెటర్స్ నందు పొందుపరచబడిన తేది నాడు నిర్దేశించిన ప్రదేశము నందు జిల్లా స్థాయి ఎంపిక కమిటి మౌఖిక పరీక్ష నిర్వహించి అర్హులైన అభ్యర్దులను పైన నిర్దేశించిన పారామీటర్స్ ప్రకారం పారదర్శకము గా ఎంపిక చేయునని ఈ ప్రకటన ద్వారా తెలియచేయడమైనది.

సం./- x x x

శ్రీ జిల్లా కలెక్టర్ మరియు అంగన్వాడి కార్యకర్తల
మరియు ఆయాల సెలక్షన్ కమిటి చైర్మన్ ,
విశాఖపట్నం

ఇందలి నకలు శిశు అభివృద్ధి పధకపు అధికారిణి, ఐ.సి.డి.యస్. ప్రాజెక్టు, గ్రామ పంచాయతి మండల పరిషత్ మండల రెవిన్యూ, కార్యాలయముల నోటిసు బోర్డుల నందు అతికంచడమైనది.

ఇందలి నకలు అన్ని పత్రికా & టి.వి. కార్యాలయములకు ప్రచురణ మరియు ప్రసారం కొరకు పంపడమైనది.

ఇందలి నకలు పధక సంచాలకులు, జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ / కన్వీనర్, జిల్లా ఎంపిక కమిటి వార్కి సమాచారము కొరకు సమర్పించడమైనది.

//tcfbo//

**పధక సంచాలకులు,**
**జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ,**
**విశాఖపట్నం**